www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

మంగళవారం 13, మే 2025 పేజీలు: 04



## నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రారంభం

- అధికంగా ఉండే లోడును తగ్గించి నిరంతర విద్యుత్ సరఫరా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

(నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-మే 12:

సోమవారం పాలకుర్తి పట్టణానికి నూతన విద్యుత్ వసతులు, అధికంగా ఉండే లోడును తగ్గించి నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ట్రాన్స్ఫార్మర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. పట్టణంలో విద్యుత్ సరఫరా మెరుగుపరచడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నాలుగు ట్రాన్స్ఫార్మర్లను 25KVA DTRను ఫైర్ స్టేషన్ సమీపంలో, 63KVA ట్రాన్స్ఫార్మర్లను బైపాస్ రోడ్డులో, పట్టణంలోని SC కాలనీలో, కార్మెల్ స్కూల్ వద్ద మిగతా 2లో..



## నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన మంత్రి సీతక్క

వివరాలు 02లో..








## హనుమాండ్ల ఝాన్సీరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'పది'లో మెరిసిన విద్యార్థులకు ఘన సన్మానం..

- ముఖ్య అతిథిగా పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

కొడకండ్ల, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-మే 12:

గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ప్రోత్సాహం ఇవ్వడంలో ముందుండే డాక్టర్ హనుమాండ్ల ఝాన్సిరాజేందర్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 140 మంది విద్యార్థులను గుర్తించి ఘనంగా సత్కరించింది. 2024-25 విద్యా సంవత్సరంలో జరిగిన పది పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ చైర్మన్ ఝాన్సి రాజేందర్‌రెడ్డి అధ్యక్షత వహించగా,పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి హాజరయ్యారు. ప్రత్యేకంగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ మాట్లాడుతూ.. పల్లెల్లో చదువుతున్నా, పట్టుదలతో చదువుకుంటూ ఉన్నత ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను సత్కరించడం అనేది ఒక సాంఘిక బాధ్యత. ఇలాంటి కార్యక్రమాల మిగతా 2లో..













## హనుమాండ్ల ఝాన్సి రాజేందర్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
# 'పది'లో మెరిసిన విద్యార్థులకు ఘన సన్మానం

(మొదటిపేజీ తరువాయి..)

వల్ల చదువులోనే కాక, జీవితంలో విజయం సాధించాలనే స్ఫూర్తి విద్యార్థులకు కలుగుతుంది. ఝాన్సి రాజేందర్ రెడ్డి ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఆదర్శ కార్యక్రమాలు విస్తరించాలి, అని వారు పేర్కొన్నారు. ట్రస్ట్ చైర్మన్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్య అనేది మానవ జీవితంలో మార్పును తీసుకురాగల సాధనం. గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు లేకపోయినా, వారు చూపించే పట్టుదల ఎంతో ఆశాజనకంగా ఉంటుంది. అటువంటి విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారి భవిష్యత్తుకు మార్గదర్శనం చేయడమే మా లక్ష్యం. ఈ ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులో మెరుగైన విద్యా అవకాశాలు, ఆరోగ్య సేవలు అందించేందుకు మేము కృషి చేస్తాము. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, ట్రోఫీలు, నగదు బహుమతులు అందించబడినాయి. ఈవెంట్లో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. కొందరు తల్లిదండ్రులు కన్నీళ్లతో తమ పిల్లల విజయాన్ని చూసి ముచ్చటపడ్డారు. ఉపాధ్యాయులు, గ్రామస్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ విద్యార్థులు కూడా కార్యక్రమానికి హాజరై, వారి అభినందనలు తెలిపారు. పరిసర గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థులకు ఈ కార్యక్రమం ఒక పెద్ద వేదికగా నిలిచింది. ముఖ్యంగా ప్రథమ స్థానం సాధించిన విద్యార్థుల పేర్లను స్టేజిపై ప్రకటించి, అందరినీ అలరించారు. విద్యార్థుల విజయ గాథలు విన్న ప్రేక్షకులు చప్పట్లతో వారిని గౌరవించారు. ఈ కార్యక్రమం చివరలో,ట్రస్ట్ వాలంటీర్లు సమాజంలో విద్యాభివృద్ధికి తమ భాగస్వామ్యాన్ని తెలియజేస్తూ, మరిన్ని సేవా కార్యక్రమాల పట్ల తమ కట్టుబాటును తెలియజేశారు.



# నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు



(మొదటిపేజీ తరువాయి..)

ప్రారంభించారు. ఈ ట్రాన్స్ఫార్మర్లు ఆయా ప్రాంతాల్లో అధికంగా ఉండే లోడ్‌ను తగ్గించి, నిరంతర విద్యుత్ సరఫరా కల్పించేందుకు ఉపయోగపడతాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వేసవి కాలంలో విద్యుత్ వినియోగం విపరీతంగా పెరుగుతుంది. ఫ్యాన్‌లు, ఫ్రిడ్జ్‌లు, ఏసీలు వంటి ఉపకరణాల వాడకం పెరిగిన నేపథ్యంలో పాత ట్రాన్స్ఫార్మర్లు భరించలేక కరెంటు తేడాలు రావడం ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. దీనిని దృష్టిలో ఉంచుకుని మేము కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయించాము. తద్వారా ఓవర్‌లోడ్ సమస్యలు తగ్గి, నిరవధిక విద్యుత్ సరఫరా అందేలా చూస్తాం, అని అన్నారు. తద్వారా ప్రజలకు తక్కువ వోల్టేజ్ సమస్యలు నివారించబడతాయని, విద్యార్థులు, విద్యుత్ ఆధారిత వ్యాపారాలు, ఇంటి వినియోగదారులందరికీ ఇది ఎంతో ఉపయుక్తంగా మారుతుందని వారు వివరించారు. అలాగే, త్వరలో మరిన్ని ప్రాంతాల్లో విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.





# నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు


**ములుగు, (నేటి ఫోకస్ న్యూస్)-మే 12:**



నిరుపేదలందరికీ అందరికీ ఇందిరమ్మ ఇల్లు, రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వం ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడమే కాకుండా ఇచ్చిన మాట కట్టుబడి ఉన్న ప్రభుత్వం అని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం మంగపేట మండలం శనగ కుంటలో అగ్నిమాపక బాధితులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ. గత సంవత్సరం జరిగిన అగ్ని ప్రమాదంలో శనిగ కుంటలోని కొన్ని కుటుంబాల వారు సర్వస్వం కోల్పోగా ఆ క్షణమే కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాధితకుటుంబాలకు వంట సామాన్లతో పాటు బట్టలను అందజేయడం జరిగిందని, 300 స్వచ్ఛంద సంస్థలతో బాధిత కుటుంబాలకు సహాయం అందించడం జరిగిందని వివరించారు. అగ్నిమాపక బాధితులు ధైర్యం కోల్పోకుండా ఆత్మవిశ్వాసం కల్పించడానికి ప్రత్యేక సహాయ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఐటిడిఏ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ముఖ్యంగా మంచినీటి ఎద్దడిని నివారించడానికి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో నేడు ప్రతి ఇంటి ఇంటికి నల్లాల ద్వారా మంచినీటిని అందించడం జరుగుతుందని, గతంలో తాను ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి భూమి పూజ చేయడం సంతోషం కలిగిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుత వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ మంచి నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని చర్యలు తీసుకుంటున్నామని, పరిపాలన కేంద్రంగా ఉంటున్న ఐటీడీఏలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించడమే కాకుండా అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానీ పేదలు ఎవరు ఆందోళన చెందవద్దని రెండవ దఫా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్న లబ్ధిదారులకు త్వరగాతిన బిల్లులు చెల్లించడానికి కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ.. శనిగకుంట గ్రామంలో నీటి సమస్య ఉన్న కారణంగా గ్రామస్తులు నీటిని నిలువ చేసుకొని సేవించడం వలన అనేక వ్యాధుల బారిన పడ్డారని, మంత్రి ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో మంచినీటి సమస్యను తీర్చామని అన్నారు.మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడానికి చోరువ చూపుతున్నామని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరువిషయంలో మధ్యవర్తులకు ఏమాత్రం అవకాశం కల్పించడం లేదని స్పష్టం చేశారు. వరద ముప్పు, అగ్ని ప్రమాద బాధితులకు అన్ని విధాలుగా సాయంచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి, తాసిల్దార్ రవీందర్, ఎంపీడీవో, ఆయా సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాష సేవ పురస్కారం పొందిన సాహితీ వేత్త ఇమ్మడి రాంబాబు

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మే 12



సోమవారం డివిజన్ చెందిన పలు పురస్కారాల అవార్డుల గ్రహీత తెలంగాణ ప్రభుత్వ మండల ఉత్తమ సాహిత్య వేత్త ఇమ్మడి రాంబాబు తెలుగు భాష సేవ పురస్కారం అందుకున్నారు శ్రీశ్రీ కళావేదిక సి ఈ వో కత్తి మండ ప్రతాప్ ఆధ్వర్యంలో ప్రపంచ తెలుగు సాహిత్య సంబరాలు ఏలూరు నగరపాలక సంస్థ కేంద్రంలో జరిగాయి. తెలుగు భాష తెలుగు సంస్కృతి తెలుగు వైభవం తెలుగు సాహిత్యం , కళలు రంగాలలో గత 14 సంవత్సరాలుగా నెల నెల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిరంతర సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద సాహిత్య సంస్థగా పేరు ఉందనీ ,సాహిత్య చరిత్రలో ప్రభంజనం సృష్టిస్తూ గుర్తింపు పొంది మొదటి స్థానంలో నిలిచిందని ఇప్పటికే 32 ప్రపంచ రికార్డులను సాధించిందని కళా సాహిత్య రంగంలోని అభిలాష పరుల్ని ప్రోత్సహిస్తూ కార్యక్రమాలు నాన్ స్టాప్ కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఆదివారం ఏలూరు పట్టణంలో 48 గంటలపాటు పలు రంగాలలో సేవలందిస్తున్న వారిని గుర్తించి పురస్కారాలను అందజేస్తున్న దన్నారు .శ్రీ శ్రీ కళావేదిక మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా తొర్రూర్ డివిజన్లో నిర్వహిస్తున్న పలు సాహిత్య కార్యక్రమాలను గుర్తించి తనకు తెలుగు భాష సేవ పురస్కారాన్ని గిడుగు రామ్మూర్తి పంతులు జ్ఞాపకంగా శ్రీ శ్రీ కళావేదిక సీఈవో కత్తి మండ ప్రతాప్ ఏలూరు బిజెపి నాయకురాలు హారిక లు అందజేశారని తెలిపారు . మండలం లోని ఖానాపురం గ్రామానికి చెందిన కవి నాల్లం శ్రీనివాస్ వినిపించిన కవితకు ఉత్తమ ప్రశంస పత్రం అందజేశారు . తనను పురస్కారం అందజేసి ప్రోత్సహిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కావురి సాంబశివరావు శర్మ, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణ్, జాతీయ కన్వీనర్ కొల్లి రమాదేవి, జాతీయ ప్రధాన కార్యదర్శి పార్థసారథి చిట్టెం లలితతో ఏలూరు శ్రీశ్రీ కళావేదిక బాధ్యులు పాటు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి 600 మంది కవులు కళాకారులు పాల్గొన్నారు..



# వైద్య సేవలో నర్సులు కీలకం

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మే 12:




వైద్య సేవల్లో నర్సుల పాత్ర ప్రముఖమైందని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవంను పురస్కరించుకొని సోమవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సుగుణాకర్ రాజు మాట్లాడుతూ రోగుల సేవలో తరించిన మహెూన్నత వ్యక్తి నైటింగేల్ అన్నారు. ఆమె చేసిన సేవలకు పురస్కారంగా నైటింగేల్ జన్మదినాన్ని అంత ర్జాతీయ నర్సుల దినోత్సవం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. నర్సింగ్ వృత్తి కాదని, అదొక బాధ్యత అని, నర్సింగ్ వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరు ధన్యులన్నారు. డాక్టర్ల కంటే నర్సులే రోగులతో ఎక్కువ సమయం గడుపుతారన్నారు. రోగికి అవస రమైన సేవలందించడంలో నర్సులే కీలకమని, వారిని గౌరవించడం మన ధర్మమని ఆమె తెలిపారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నర్సులు చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి జ్వలిత , మీరాజ్, ప్రియాంక, మానస, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో రైతు మృతి



పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మే 12:

వడదెబ్బతో రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై క్రాంతి కిరణ్, స్థానిక తెలిపిన వివరాల ప్రకారం.. మహ బూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలంలోని రామోజీ తండాకు చెందిన గుగులోత్ కిషన్ నాయక్ (70) తనకున్న వ్యవసాయ భూమితో పాటు మరికొంత భూమి కౌలు చేసుకుంటూ, భార్య సుగుణమ్మ తో కలిసి జీవనం సాగిస్తున్నాడు. తన పొలంలో పండిన ధాన్యం విక్రయించడానికి పోచంపల్లి ఐకేపీ కేంద్రానికి తరలించాడు. కొనుగోలు కేంద్రంలో రైతు వడ్లు తూర్పార పడుతున్న గ్రామంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. గమనించిన రైతులు గంట్లకుంట ప్రాథమిక చికిత్స కేంద్రానికి తరలించగా అప్పటికే రైతు మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. మృతుడి కొడుకు బాలాజీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతు మృతి

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి

ఓరుగంటి సైదులు మే 12

పెద్దవంగర మండలంలోని పోచంపల్లి గ్రామంలో ధా న్యం కొ నుగోలు కేంద్రంలో రైతు ధాన్యం ప డుతుండగా వ డదెబ్బ తగిలి అక్కడికక్కడే మరణించాడు. రామోజీ తండాకు చెందిన గుగులోత్ కిషన్ (వయస్సు70), తక్షణమే బాధిత కుటుంబ సభ్యుల దగ్గరికి వెళ్లి ఆ కుటుంబ సభ్యుల బాధను తనది చేసుకొని గూగుల్ కిషన్ లేని లోటు ఆ కుటుంబానికి బాధాకరమన్నారు. ఈ విషాద సమయంలో మీరు ధైర్యంగా ఉండాలి మీకు మేము ఎల్లప్పుడూ తోడుగా ఉంటాం వారికి అని హామీ ఇచ్చిన పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి. తక్షణమే బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .

